## కమ్యూనికేషన్ స్కిల్స్‌పై దృష్టిసారించాలి

**ప్రజాపక్షం/ ఖమ్మం సిటీ :** సమాజంలో చోటు చేసుకుంటున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థినులు కమ్యూనికేషన్ స్కిల్స్‌పై దృష్టిసారించి వారు ఎంచుకున్న రంగాలలో రాణించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి.పద్మావతి తెలిపారు. టిఎస్‌కెసి టాస్క్ ఆధ్వర్యంలో గత ఆరు రోజులుగా జరుగుతున్న మహీంద్రా ప్రైడ్ క్లాస్ రూము శిక్షణ ముగింపు కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. విద్యార్థినులు అన్ని రంగాలలో రాణించడంతో పాటు ప్రతి ఒక్కరికీ సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్, లైఫ్ స్కిల్స్, గోల్ సెట్టింగ్స్, ఇంటర్వ్యూ స్కిల్స్‌పై అవగాహన పెంచుకుని తమ ప్రతిభను చాటాలన్నారు. ఈ శిక్షణలో సాఫ్ట్‌స్కిల్స్ ద్వారా ఎదుటి వారితో ప్రవర్తించే విధానాన్ని, ప్రవర్తన ఎలా ఉండాలి అనే అంశంపై పర్సనాలిటీ డెవలప్‌మెంట్ క్లాసెస్ ఎంతగానో ఉపయోగపడ్డాయని తెలిపారు. జీవితంలో ఎదురయ్యే ఒడిదొడుకులు ఎలా అధికమించవచ్చు, లైఫ్ స్కిల్స్ ద్వారా విద్యార్థులు పూర్తిగా అవగాహన పొందారని తెలిపారు. ఆరోగ్యం గురించి కూడా అవగాహన కల్పించారని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉద్యోగం




సాధించేలా విద్యార్థినులు శిక్షణ పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ అనిత, టిఎస్‌కెసి సమన్వయ కర్త కె. నర్సింహారావు, మెంటర్ సిహెచ్ కవిత, ఐక్యూ ఏసి సమన్వయ కర్త ఎస్. రాకేష్, అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు మెరుగైన సౌకర్యాలు

**ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే:** తమ కళాశాలలో చదువుకునే విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించినట్లు ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.పద్మావతి అన్నారు. కళాశాలలో సోమవారం జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పేరెంట్-టీచర్ అసోసియేషన్ కన్వీనర్ పోట్ల కృష్ణవేణి, వైస్ ప్రిన్సిపల్ హదస్సారాణి, అధ్యాపకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.పద్మావతి

## తల్లిదండ్రులు తరుచూ కళాశాలను సందర్శించాలి

ఖమ్మంఖానాపురంహవేలి, మే16: విద్యార్థులు చదువుతున్న కళాశాలను వారి తల్లిదండ్రులు తరచూ సందర్శించాలని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి.పద్మావతి అన్నారు. సోమవారం కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఇదే కళాశలలో చదివిన , ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ సభ్యురాలు అయిన అనపా విజయకుమారి మాట్లాడుతూ నేను, నా భర్త ప్రభుత్వ ఉద్యోగులం. అయినప్పటికి నా కూతురును ఇదే కళాశాలాలో చదివిస్తున్నానని చెప్పారు. ఇదే కళాశాలలో చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించానని, ఆ ఉద్దేశంతోనే నా కూతురును కూడా చదివిస్తున్నానని చెప్పారు. ప్రభుత్వ కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థులకు కావాల్సిన సౌకర్యాలతోపాటు నాణ్యమైన విద్య అందిస్తారని అన్నారు. ఈ సమావేశంలో పేరెంట్ టీచర్ అసోసియేసన్ కన్వీనర్ కృష్ణవేణి, వైస్ ప్రిన్సిపాల్ హదస్సారాణి, అధ్యాపకులు విద్యాప్రవీణ, మాధవి, పద్మారాణి, ఇందిర పాల్గొన్నారు.

ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
ఖమ్మం, పాలేరు

## జీవవైవిధ్య పరిరక్షణ పక్షోత్సవాలు ప్రారంభం

**దిశ ప్రతినిధి, ఖమ్మం:** ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు వృక్ష, జంతు శాస్త్ర విభాగాల ఆధ్వర్యం లో జీవ వైవిధ్య పరిరక్షణ పక్షోత్సవాలను ప్రారంభించారు. నేలకొండపల్లి బౌద్ధస్తూపం ఆవరణలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథి, ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ వి.సతీశ్ కుమార్ (ఎఫ్ఓ) మాట్లాడుతూ.. నలభై సంవత్స రాల క్రితం తమ బాల్యంలో విద్యుత్, రవాణా లేక ప్రకృతిలో మమేకమై జీవి తాన్ని సంతోషంగా గడిపామన్నారు. పర్యావరణానికి హాని కలిగించే శిలాజ ఇంధనాలు ఇంకా సెల్ఫోన్ రేడియేషన్ లాంటి కారకాలు లేకపోవడం ఎంతో మేలు కలిగించిందని అన్నారు. మారుతున్న ఆర్థిక సమీకరణాల ప్రభా వం వలన, రైతులు పత్తి, మిర్చి, వరి మొదలైన పంటలను మాత్రమే పండిస్తూ ఉండడం వలన పంటలలో వైవిధ్యం అంతరించిపోవటం తద్వారా తీసుకునే ఆహారంలో కూడా వైవిధ్యం తగ్గిపోయిందన్నారు. దానికి ప్రత్యక్షంగా రెండు సంవత్సరాల నుంచి ప్రజలందరూ కొవిడ్ బారిన పడడమేనన్నారు. గ్రీన్ ఎన్జీవో నిర్వాహకులు రవికుమార్, స్థానిక జాతులను పండిం చడం వలన పంటలకైనా, జంతువులకైనా వ్యాధులు తక్కువగా వస్తాయన్నా రు. ఈ కార్యక్రమంలో రైతు నూతక్కి ప్రసాద్ ,బొమ్మిశెట్టి శ్రీనివాస్ ,కళాశాల వృక్ష శాస్త్రం, జంతుశాస్త్ర అధ్యాపకులు, పోట్ల కృష్ణవేణి, రామ్ కుమార స్వామి విద్యార్థినులు పాల్గొన్నారు.




బౌద్ధస్తూపం వద్ద ఎఫ్ వో సతీశ్ కుమార్, విద్యార్థులు

## ప్రతి ఒక్కరూ పర్యావరణంను పరిరక్షించాలి

### -సత్తేపల్లి డివిజనల్ ఫారెస్టు అధికారి సతీష్ వెల్లడి

**నేలకొండపల్లి, మే 21 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు పర్యావరణంను పరిరక్షించాలని, జీవ వైవిధ్యం పట్ల అవగాహన పెంచుకోవాలని సత్తుపల్లి డివిజనల్ ఫారెస్టు అధికారి సతీష్ వెల్లడించారు. జీవ వైవిధ్య వారోత్స వాలలో భాగంగా శనివారం నేలకొండపల్లి గ్రామ సమీపంలోని బౌద్ధస్తూపం వద్ద స్థానిక గ్రీన్‌వే ఎన్విరాన్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఖమ్మం



నగరంకు చెందిన ఉమన్స్ డిగ్రీ కళాశాలకు విద్యార్థినులకు జీవ వైవిధ్య అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సతీష్ మాట్లాడుతూ వృక్ష జాతులను పరిరక్షించాలని ఆయన చెప్పారు. సేంద్రియ వ్యవసాయం, మొక్కల పెంపకం వలన పర్యావరణంకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా బౌద్ధస్తూం ప్రాంగణంలో విద్యార్థినులు, అధ్యాపకులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రీన్‌వే ఎన్విరాన్‌మెంట్ సొసైటీ అధ్యక్షుడు రవికుమార్, ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ సురేష్, ఉమన్స్ డిగ్రీ కళాశాల బోటనీ అధ్యాపకురాలు కృష్ణవేణి, జువాలజీ అధ్యాపకుడు రామ్‌కుమార్‌స్వామి, సిబ్బంది శ్రీకాంత్, సేంద్రియ రైతులు నూతక్కి ప్రసాదు, బొమ్మిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## జీవ వైవిధ్య పరిరక్షణ పక్షోత్సవాల ఆరంభం

ఖమ్మం బ్యూరో ,మే21(జనంసాక్షి)

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఖమ్మం విద్యార్థినులు వృక్ష జంతు శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో జీవ వైవిధ్య పరిరక్షణ పక్షోత్సవాలను ఆరంభించారు. నేలకొండపల్లి బౌద్ధస్థూపం ఆవరణలో చెట్ల కింద జరిగిన ఆరంభ సమావేశంలో ముఖ్య అతిథి వి. సతీష్ కుమార్ ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ (ఎఫ్‌ఓ), సత్తుపల్లి నలభై సంవత్స . రాల క్రితం తమ బాల్యంలో విద్యుత్, రవాణా లేక ప్రకృతిలో మమేకమై లేకపో జీవితాన్ని సంతోషంగా గడిపామని పర్యావరణానికి హాని కలిగించే శిలాజ ఇంధనాలు ఇంకా సెల్ఫోన్ రేడియేషన్ లాంటి కారకాలు పదం ఎంతో మేలు కలిగించిందని అన్నారు. మారుతున్న ఆర్థిక సమీకరణాల ప్రభావం వలన రైతులు పత్తి, మిర్చి, వరి మొదలైన పంటలను మాత్రమే పండిస్తూ ఉండడం వలన పంటలలో వైవిధ్యం అంతరించిపోవటం తద్వారా మనం తీసుకునే ఆహారంలో కూడా వైవిధ్యం తగ్గిపోయిందని, దానికి ప్రత్యక్షంగా రెండు సంవత్సరాల నుండి ప్రజలందరూ కోవిడ్-19 బారిన పదడమేనన్నారు.'గ్రీన్వ", ఎన్జీవో నిర్వాహకులు రవికుమార్, స్థానిక జాతుల ను పండించడం వలన పంటలకైనా, జంతువులకైనా వ్యాధులు తక్కువ గా ఆశిస్తాయని, అందువలన రసాయన ఎరువులు, పురుగుమందుల ఆవశ్యకత తగ్గుతుందని ఎవరి ఆదగరద కూరగాయలు అందుకే అందరూ ఆకుకూరలు అంటే వారే పండించుకోవాలని తద్వారా రసాయనాల బదుతుంది ప్రభావం తగ్గి జీవవైవిధ్యక్షణం దానంతట అదే పరిరణర అన్నారు.: రైతు, నూతక్కి ప్రసాద్ గ్రామాలలో రైతులే పంటలు పండంచాలా వ్యవసాయ పర్యవేక్షణధికారులు విధిగా పర్యవేక్షించాలని ఆకాంక్షించారు. మరొక రైతు ఆదర్శరైతు అవార్డు గ్రహీత బొమ్మిశెట్టి శ్రీనివాస్ విద్యార్థినులను, రైతే దేశానికి వెన్నెముక గనుక భవిష్యత్తులో విద్యాభ్యాసం అనంతరం వ్యవసాయాన్ని వృత్తిగా ఎన్నుకోవచ్చని



సూచించారు. తాను పదు 30 సంవత్సరాల నుండి శాఆధారిత వ్యవసాయాన్ని చేస్తున్నానని, మొదట సమాజంలో చాల మందితనను హేళన చేశారని, తాను పట్టించుకోకపోవ ఎదగగలిగానని . అంతేకాక ఇంకా కొంత మంది సేంద్రియ. రైతులకు వారి ఉత్పత్తులను మార్కెట్ చేయడంలో కూడా సహాయపడుతు. న్నానన్నారు. వైవిధ్యాన్ని కాపాడ్డంలో విద్యార్థులే ప్రధాన పాత్రను. పోషించాలని ఉద్ఘాటించారు.విద్యార్థులు మాట్లాడుతూ ఈనాటి సమావేశంలో పాల్గొన్న రైతులను చూసి, వారి మాటలను వినడం వలన తాము తమకు వ్యవసాయంపై మక్కువ కలుగుతుందని, రైతులపై గౌరవభావం ఇనుమ - ఉంచిందని అన్నారు. మొక్కలు జంతు జాతులలో వైవిధ్యం ఎంత అవసర సమాజంలోని వ్యక్తులు, వృత్తులలో కూడా వైవిధ్య అర్థమయిందన్నారు. అవసరం ఈ కార్యక్రమంలో కళాశాల వృక్షశాస్త్రం మరియుజంతుశాస్త్ర అధ్యాపకులు, పోటకృష్ణవేణి, జి. రామ్ కుమార స్వామిమరియుజి విద్యార్థినులు డెబ్బైమంది పాల్గొన్నారు.

**శనివారం 04 జూన్ 2022**

## ప్రభుత్వ డిగ్రీ కాలేజీ కళాశాలలో పెంటగాన్ కంపెనీ శిక్షణ కు అర్హత పరీక్ష నిర్వహణ




ఖమ్మంటౌన్, జూన్ 3 (జనంసాక్షి)

.పెంటగాన్ స్పేస్ అనే ఎడ్యుకేషన్ ట్రైనింగ్ సంస్థ కర్ణాటక లోని బెంగళూరు కేంద్రంగా పనిచేస్తుంది. ఈ సంస్థ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ విద్యార్థునులకు "అప్టిట్యూడ్ మరియు కంప్యూటర్ ప్రోగ్రామింగ్ "నందు అర్హత పరీక్షా నిర్వహించటం జరిగింది. అందులో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థిను లకు 4 నెలలపాటు సాఫ్ట వేర్ రంగం లో ఉచిత శిక్షణ ఇవ్వటం జరుగు తుంది. అందులో ప్రతిభ కనపరిచిన విద్యార్థినులు 'పెంటగాన్ స్పేస్" కంపెనీ తో ఒప్పందం చేసుకున్న సుమారు 3500 సాఫ్ట్వేర్ సంస్థలలో ఏదో ఒక కంపెనీ లో ఉద్యోగాన్నిసాధిస్తారు. ఈ విధంగా కంపెనీల సామజిక బాధ్యత నిధుల సద్వినియోగం జరగాలన్న ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆకాంక్ష మా కళాశాల లో నెరవేరటం తమకెంతో గర్వకారణమని కళాశాల పిన్సిపాల్ డాఎం జి . పద్మావతి అన్నారు . ఈ కార్యక్రమం నిర్వహించిన కళాశాల అధ్యాపకులు కె. కవిత , వై. వెంకన్న లను కళాశాల ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ కార్యక్రమం లో %గూాజ% కో ఆర్డినేటర్ రాకేష్ ,వైస్ ప్రిన్సిపాల్ హదస్సా రాణి , బోటనీ అధ్యాపకులు పి. కృష్ణ వేణి, హిస్టరీ అధ్యాపకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జీవ వైవిధ్య దినోత్సవం

నేలకొండపల్లి, న్యూస్‌టుడే: నేలకొండపల్లిలోని బౌద్ధస్థూపం వద్ద జీవ వైవిధ్య దినోత్సవం సందర్భంగా గ్రీన్‌వే ఎన్విరాన్‌మెంటల్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం సదస్సును నిర్వహించారు. ఖమ్మం మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు, అధ్యాపకులు హాజరయ్యారు. అటవీ అధికారులు సురేష్, సొసైటీ బాధ్యులు రవికుమార్, అధ్యాపకులు కృష్ణవేణి, రామ్‌కుమార్ తదితరులు విద్యార్థులకు జీవవైవిధ్యంపై అవగాహన కల్పించారు.




నేలకొండపల్లి డిగ్రీ కళాశాలలో మాట్లాడుతున్న అధ్యాపకుడు మాధవరావు

నేలకొండపల్లి ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో జరిగిన సదస్సులో వైస్ ప్రిన్సిపల్ మాధవరావు మాట్లాడారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పుస్తక మహోత్సవంలో ధూంధాం

- బుక్ ఫెయిర్ రెండో రోజున జోరుగా పుస్తక కొనుగోళ్లు
- ఆలోచింపజేసిన "వనితావరణం" చర్చ

**నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి**

తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ తెలుగు సాంస్కృతిక అకాడమీ, ఖమ్మం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న ఖమ్మం బుక్ ఫెయిర్ లో జాతశ్రీ వేదికపై పమ్మి రవి బందం ప్రదర్శించిన ధూంధాం - ఆట పాట సాంస్కృతిక కార్యక్రమాలతో రెండో రోజూ ఆకట్టుకుంది. అమ్మ, మానవజీవితం, చదువు గొప్పతనం, సమాజం- ఆధునికత ప్రభావాలపై పాడిన పాటలు ఆలోచింపజేశాయి. కూచిపూడి నృత్యం, భరతనాట్యం, జానపద నృత్యాలు, జానపద గీతాలతో కళాకారులు ఉర్రూతలూగించారు. ముఖ్యంగా రావెళ్ళ వెంకట రామారావు పైన పాడిన గీతం కనులను వర్షింపజేసింది. వనితావరణం పేర మనతో మనంగా స్త్రీ రచయితలు తాము సమాజాన్ని ఎలా ప్రభావితం చేస్తున్నామో తమ నిర్దిష్ట అభిప్రాయాలతో తమ స్థానం ఎంత కీలకమైందో స్పష్టం చేశారు. ఖమ్మం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ అఫ్రోజ్ సమీనా విధాన నిర్ణయాలలో మహిళల పాత్ర గురించి, విధాన పరమైన స్థానం మహిళలకు దక్కాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇంటా బయటా కనపడకుండా పడుతున్న ఒత్తిడి.. తద్వారా కలుగుతున్న అనారోగ్య సమస్యల గురించి దాని నుండి బయటపడి మహిళ తేలికగా జీవనం సాగించేలా ఎలా ఉండాలో డాక్టర్ రామినేని సబిత ఆత్మీయంగా సంభాషించారు. ఎఇఓగా విధులు నిర్వహిస్తున్న శిరణ్మయి మాట్లాడుతూ పని ప్రదేశాల్లో మహిళల విజయాలు ఒత్తిడుల గురించి స్ఫూర్తివంతంగా చర్చించారు. న్యాయవాది, లా కాలేజీలో అధ్యాపకురాలిగా విధులు నిర్వహిస్తున్న రత్నాంబ ప్రస్తుత పరిస్థితుల్లో బాలికలు, మహిళలు ఎదుర్కొనే సవాళ్ళు వారికి అండగా న్యాయపరమైన హక్కులు, చట్టాల గురించి క్లుప్తంగా వివరించారు. ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గుత్తా పద్మావతి మాట్లాడుతూ.. స్త్రీ విద్య ఆవశ్యకత గురించి వివరించారు. ప్రతి మహిళ విద్యావంతురాలైతేనే సమాజం సుభిక్షంగా ఉంటుందన్నారు. సామాజిక కార్యకర్త పారుపల్లి ఝాన్సీ ఏ పరిస్థితుల్లోనైనా ధైర్యంగా ఎదుర్కోవాలని అన్నారు. ఖమ్మం కవయిత్రులు, రచయిత్రులు ఫణిమాధవి కన్నోజు, రూపరుక్మిణి, సునంద పురిమళ్ళ, తోట సుభాషిణి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు సీతారాం,ప్రసేన్, అట్లూరి వెంకటరమణ, ఐ.వి.రమణారావు, రవిమారుత్ పర్యవేక్షించారు.






నవతెలంగాణ Sat, 04 June 2022
https://epaper.navatelangana.com/c/68423052

# అబ్బుర పరిచిన నృత్య ప్రదర్శనలు

**ఖమ్మం (సూర్య బ్యూరో)**

బుక్ ఫెయిర్ రెండవ రోజున జోరుగా పుస్తక కొనుగోళ్ల తెలంగాణా ప్రభుత్వం, తెలంగాణ తెలుగు సాంస్కృతిక అకాడమీ,ఖమ్మం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న ఖమ్మం బుక్ ఫెయిర్ లో జాతశ్రీ వేదికపై పమ్మి రవి బృందం ప్రదర్శించిన దూందూం-ఆట పాట సాంస్కృతిక కార్యక్రమాలతో రెండవ రోజు అద్భుతంగా ప్రారంభమైంది. అమ్మపై,మానవజీవితం,చదువు గొప్పతనం,సమా జంపై ఆధునికత ప్రభావాలపై పాడిన పాటలు ఆలోచింపజేసాయి.కూచిపూడి నృత్యం, భరతనాట్యం,జానపద నృత్యాలు, జానపద గీతాలతో ప్రజలను ఉర్రూతలూగించారు.. ముఖ్యంగా రావెళ్ళ వెంకట రామారావు పైన పాడిన గీతం కనులను వర్షింపజేసింది. వనితావరణం పేర మనతో మనంగా స్త్రీ రచయితలు తాము సమాజాన్ని ఎలా ప్రభావితం చేస్తున్నామో తమ నిర్దిష్ట అభిప్రాయాలతో తమ స్థానం ఎంత కీలకమైందో స్పష్టం చేశారు.ఖమ్మం మాజీ ఛైర్ పర్సన్ అప్రోచ్ సమీనా విధాన నిర్ణయాలలో మహిళల పాత్ర గురించి,విధాన పరమైన స్థానం మహిళలకు దక్కాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇంటా బయటా కనపడకుండా పడుతున్న వత్తిడి తద్వారా కలుగుతున్న అనారోగ్య సమస్యల గురించి దాని నుండిబయటపడి మహిళతేలికగా జీవనం సాగించేలా ఎలా ఉండాలో డాక్టర్ రామినేని సబిత ఆత్మీయంగా సంభాషించారు.ఎఇఓ గా విధులు నిర్వహిస్తున్న శిరణ్మయి మాట్లాడుతూ పని ప్రదేశాల్లో మహిళల విజయాలు వత్తిడుల గురించి స్ఫూర్తివంతంగా చర్చించారు.. న్యాయవాది గాను,లా కాలేజీలో అధ్యాపకురాలిగావిధులు నిర్వహిస్తున్న రత్నాంబ ప్రస్తుత పరిస్థితుల్లో బాలికలు,మహిళలు ఎదుర్కునే సవాళ్ళు వారికి అండగా న్యాయపరమైన హక్కులు,చట్టాల గురించి క్లుప్తంగా చర్చించారు.ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గుత్తా పద్మావతి స్త్రీ విద్య ఆవశ్యకత గురించి ప్రతి మహిళ విద్యావంతురాలైతేనే సమాజం సుభిక్షంగా ఉంటుందన్నారు..సామాజిక కార్యకర్త పారుపల్లి ఝాన్సీ ఏ పరిస్థితుల్లో నైనా ధైర్యంగా ఎదుర్కోవాలని అన్నారు.ఖమ్మం కవయిత్రులు, రచయిత్రులు ఫణిమాధవి కన్నోజు,రూపరుక్మిణి, సునంద పురిమళ్ళ,తోట సుభాషిణి తదితరులు పాల్గొన్నారు..ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు సీతారాం,ప్రసేన్, అట్లూరి వెంకటరమణ, ఐ.వి.రమణా రావు,రవిమారుత్ పర్యవేక్షించారు.





సూర్య Sat, 04 June 2022
epaper.suryaa.com/c/68423031

ఖమ్మం దిశ

# ఎన్సీసీ బెటాలియన్ క్యాంపులో సోనియా ప్రతిభ

**దిశ,ఖమ్మం:**ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎన్సీసీ తెలంగాణ బెటాలియన్ క్యాడర్ లో ఖమ్మం మహిళ కళాశాల విద్యార్థిని కొల్లి సోనియా ప్రతిభ కనబర్చినది. బీటెక్ సెకండ్ ఇయర్ లో అర్హత పొందిన సోనియాకు ద్వితీయ స్థానం లభించింది. అదేవిధంగా తెలంగాణ బెటాలియన్ లో బీ సర్టిఫికెట్ వచ్చింది. ఈ నెల 26 జరిగిన తెలంగాణ లేవన్ ఎన్సీసీ క్యాడర్ లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నలుగురు విద్యార్థినులు అర్హత పొందగా సోనియా మాత్రం ద్వితీయ స్థానం పొందడంతో ఆమెకుకమాండెడ్ (సీఓ)సీ సర్టిఫికేట్ ఇచ్చి అభినందించారు.



జ్ఞాపిక అందజేస్తున్న అధికారులు

# మహిళా చైతన్యగీతిక



అలరించిన శాస్త్రీయ నృత్య ప్రదర్శన

ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఖమ్మం నగరంలో జరుగుతున్న 'పుస్తక మహోత్సవం' రెండో రోజు శుక్రవారం జాతశ్రీ వేదికపై కళాకారులు పమ్మి రవి బృందం ప్రదర్శించిన ధూం-ధాం ఆటాపాట సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వనితావరణం పేరుతో మహిళా రచయితలు సమాజాన్ని ఎలా ప్రభావితం చేస్తున్నారో నిర్దిష్ట అభిప్రాయాలతో స్పష్టం చేశారు. ఖమ్మం పురపాలక మాజీ అధ్యక్షురాలు అఫ్రోజ్ సమీనా మాట్లాడుతూ విధాన నిర్ణయాల్లో మహిళల పాత్ర, విధానపరమైన స్థానం దక్కాల్సిన అవసరాన్ని వివరించారు. అనారోగ్య సమస్యల నుంచి బయటపడి మహిళ తేలికగా జీవనం సాగించేలా ఎలా ఉండాలనే విషయంపై డాక్టర్ రామినేని సబిత అవగాహన కల్పించారు. పలు అంశాలపై ఏఈవో సాయిశిరణ్మయి, లా కళాశాల అధ్యాపకురాలు రత్నాంబ, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.పద్మావతి, సామాజిక కార్యకర్త పారుపల్లి ఝాన్సీ, ఖమ్మం కవయిత్రులు వురిమళ్ల సునంద, ఫణిమాధవి, కన్నెగంటి, రూప రుక్మిణి, తోట సుభాషిణి తదితరులు ప్రసంగించారు. అమ్మ, మానవ జీవితం, చదువు గొప్పతనం, సమాజంపై ఆధునికత ప్రభావాలు అంశాల గురించి పాడిన పాటలు ఆలోచింపజేశాయి. కూచిపూడి నృత్యం, భరత నాట్యం, జానపద గీతాలతో ప్రజలను ఉర్రూతలూగించారు. ముఖ్యంగా ప్రముఖ కవి రావెళ్ల వెంకటరామారావుపై పాడిన గీతం ఎంతో ఆకట్టుకుంది. రెండో రోజు పాఠకుల సంఖ్య, పుస్తకాల కొనుగోళ్లు పెరిగాయి. కార్యక్రమాలను ఖమ్మం పుస్తక ప్రదర్శన సమన్వయకర్త అట్లూరి వెంకటరమణ, నిర్వాహకులు సీతారామ్, ప్రసేన్, ఐవీ రమణారావు, రవిమారుత్, మువ్వా శ్రీనివాసరావు తదితరులు పర్యవేక్షించారు.



పాఠకులతో పుస్తక ప్రదర్శన కళకళ

Date : 04/06/2022 EditionName : TELANGANA( KHAMMAM ) PageNo : 02

# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం



అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

**దిశ ప్రతినిధి, ఖమ్మం:** ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు వృక్ష శాస్త్రం, జంతు శాస్త్ర విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో మే 22న ఆరంభించిన జీవవైవిధ్య పక్షోత్సవాలు, ప్రపంచ పర్యావరణ దినోత్సవ సంబరాలతో ముగిశాయి. జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు చింతకాని మండలం చినమండవ గ్రామంలోని 200 సంవత్సరాల మర్రిచెట్టును గ్రామంలో గల పలు చెరువులను సందర్శించారు. విద్యార్థులు విశాలమైన మర్రిచెట్టు ఊడలతో ఊయలలూగారు. వృక్షం కాండ వ్యాసార్థాన్ని, దానికి గల అసంఖ్యాకమైన ఊడలు, వాటి విస్తరణకు, ఆ వృక్షం ఎన్నో పక్షులు, కీటకాలు,విచ్ఛిన్నకారులకు ఆవాసాన్నివ్వడాన్ని చూసి అబ్బురపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల వృక్ష శాస్త్ర అధ్యాపకులు పి. కృష్ణ వేణి, గ్రీన్ వే నిర్వాహకులు రవి కర్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ చక్రవర్తి, ఎఫ్బీఓ పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో

# 'పెంటగాన్'అర్హత పరీక్ష



విద్యార్థినులతో సంస్థ ప్రతినిధులు

**దిశ ప్రతినిధి, ఖమ్మం:** బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న పెంటగాన్ స్పేస్ అనే ఎడ్యుకేషన్ ట్రైనింగ్ సంస్థ ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ విద్యార్థినులకు అప్టిట్యూడ్, కంప్యూటర్ ప్రోగ్రామింగ్లో అర్హత పరీక్షా నిర్వహించింది. అందులో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థినులకు 4నెలల పాటు సాఫ్ట్వేర్ రంగంలో ఉచిత శిక్షణ ఇవ్వనుంది. అందులో ప్రతిభ కనపరిచిన విద్యార్థినులు 'పెంటగాన్ స్పేస్' కంపెనీతో ఒప్పందం చేసుకున్న సుమారు 3500 సాఫ్ట్ వేర్ సంస్థలలో ఏదో ఒక కంపెనీలో ఉద్యోగాన్ని సాధిస్తారు. కంపెనీల సామాజిక బాధ్యత నిధుల సద్వినియోగం జరగాలన్న ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆకాంక్ష తమ కళాశాలలో నెరవేరడం తమకెంతో గర్వకారణమని కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి అన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించిన కళాశాల అధ్యాపకులు కవిత, వై. వెంకన్నను కళాశాల ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ రాకేష్, వైస్ ప్రిన్సిపాల్ హదస్సా రాణి, బోటనీ అధ్యాపకులు కృష్ణవేణి, హిస్టరీ అధ్యాపకులు రమేశ్ పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి



**ప్రజాపక్షం/ ఖమ్మం సిటీ :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని మహిళా డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర అధ్యాపకురాలు పి. కృష్ణవేణి తెలిపారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు వృక్షశాస్త్రం, జంతుశాస్త్ర విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ప్రారంభమైన జీవ వైవిధ్య పక్షోత్సవాలు ఆదివారంతో ముగిశాయి. జూన్ ఐదున ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు ఖమ్మం జిల్లా చింతకాని మండలం చిన్నమండవ గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలోని 200 ఏళ్ల వయస్సు గల మర్రిచెట్టును పరిశీలించి అనంతరం గ్రామంలోని పలు చెరువులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు వివరాలు సేకరించారు. వృక్షాలతో పాటు పర్యావరణ పరిరక్షణ కోసం కొత్తగా మొక్కలను పెంచాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రీన్వే నిర్వహకులు రవికుమార్, ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ చక్రవర్తి, ఎఫ్బివో, గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కాలేజీ కళాశాలలో "పెంటగాన్ కంపెనీ "శిక్షణకు అర్హత పరీక్ష నిర్వహణ

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్ )**



పెంటగాన్ స్పేస్ అనే ఎడ్యుకేషన్ ట్రైనింగ్ సంస్థ కర్ణాటకలోని బెంగళూరు కేంద్రంగా పనిచేస్తుంది. ఈ సంస్థ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ విద్యార్థునులకు "అప్టిట్యూడ్ కంప్యూటర్ ప్రోగ్రామింగ్ "నందు అర్హత పరీక్షా నిర్వహించటం జరిగింది. అందులో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థినులకు 4 నెలల పాటు సాఫ్ట వేర్ రంగం లో ఉచిత శిక్షణ ఇవ్వటం జరుగుతుంది. అందులో ప్రతిభ కనపరిచిన విద్యార్థినులు "పెంటగాన్ స్పేస్" కంపెనీ తో ఒప్పందం చేసుకున్న సుమారు 3500 సాఫ్ట్వేర్ సంస్థలలో ఏదో ఒక కంపెనీ లో ఉద్యోగాన్ని సాధిస్తారు. ఈ విధంగా కంపెనీల సామజిక బాధ్యత నిధుల సద్వినియోగం జరగాలన్న ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆకాంక్ష మా కళాశాల లో నెరవేరటం తమకెంతో గర్వకారణమని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి . పద్మావతి అన్నారు . ఈ కార్యక్రమం నిర్వహించిన కళాశాల అధ్యాపకులు కె. కవిత , వై. వెంకన్నలను కళాశాల ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ కార్యక్రమం లో ఐ. క్యూ ఏ.సి కో ఆర్డినేటర్ రాకేష్ ,వైస్ ప్రిన్సిపాల్ హదస్సా రాణి , బోటనీ అధ్యాపకులు పి. కృష్ణ వేణి, హిస్టరీ అధ్యాపకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుక





**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని:** గ్రీన్ వే ఎన్విరాన్మెంటల్ సొసైటీ ఆధ్వర్యంలోచిన్నమండవ లోని ప్రభుత్వ పాఠశాల యందు ఖమ్మంలోని ప్రభుత్వ డిగ్రీ బాలికల కళాశాల విద్యార్థులు స్థానిక రైతులు, యువకులతో పర్యావరణ దినోత్సవ జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చింతకాని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ చక్రవర్తి పాల్గొన్నరు. విద్యార్థినీ విద్యార్థులకు పర్యావరణంపై అవగాహన కల్పించారు పర్యావరణ దినోత్సవ ఆవశ్యకతను వారికి తెలియజేశారు ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించాలని ప్రధానంగా చెట్లు నాటడం ద్వారా అనేక పర్యావరణ సమస్యలను నివారించవచ్చని, అటవీ శాతం పెంచే విధంగా ప్రభుత్వం అనేక వన కార్యక్రమాలను చేపడుతోందని ప్రభుత్వంతో పాటు ప్రతి ఒక్కరి బాధ్యతగా రెండు చెట్లును నాటి సంరక్షించాలని తెలియచేసారు,ఈ కార్యక్రమంలో వృక్షశాస్త్ర అధ్యాపకురాలు కృష్ణవేణి, గ్రీన్ వే ఎన్విరాన్మెంట్ సొసైటీ అధ్యక్షులు రవి కుమార్ గ్రామపంచాయతీ సర్పంచ్ వెంకట్రావమ్మ, సెక్రెటరీ పురుషోత్తం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రమేష్ విద్యార్థిని విద్యార్థులు స్థానిక రైతులు గ్రామ పంచాయతీ సిబ్బంది జయరాజు, రామదాసు విజయశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

---

# వర్తమానం మనచేతుల్లోనే ఉంది

- పరీక్షలపైనే దృష్టి.. ఫలితాల మీద కాదు
- ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్

ఖమ్మం ఖానాపురంహవేలి, జూన్ 6: పోటీ పరీక్షలు రాసేటప్పుడు అభ్యర్థులు వర్తమానంలో ఉండాలని, పరీక్షలమీదే దృష్టి ఉంచాలి తప్ప ఫలితాలమీద ఉండకూడదని కలెక్టర్ వీపీ గౌతమ్ అన్నారు. సోమవారం పుస్తక మహోత్సవంలో భాగంగా జాతశ్రీ వేదికపై నగరంలోని ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ కళాశాల మైదానంలో నిర్వహించిన 'పోటీ పరీక్షలకు సన్నద్ధం కావడం ఎలా?' అనే అంశంపై నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్యఅతిధులుగా కలెక్టర్ వీపీ గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు యస్ వారియర్, కార్పొరేషన్ కమిషనర్ ఆదర్శ్ సురభి, ట్రైనీ ఐపీఎస్‌లు రష్మీ, సంకేత్ హాజరై పోటీపరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షలు రాసేటప్పుడు చాలామందికి భయాలు, సందేహాలు కలుగుతుంటాయని, వాటిని అధికమించి ఇప్పుడు మనం ఎలా పరీక్షలకు తయారవుతున్నామో అదే విజయానికి కీలకమౌతుందని అన్నారు. మాదిరి ప్రశ్నపత్రాలను, మోడల్ పరీక్షలను విరివిగా రాయాలని సూచించారు. ప్రతి రోజు 5గంటల సమయం కేటాయించి నిబద్ధతతో చదివితే లక్ష్యాన్ని చేరుకుంటామన్నారు. పోలీసు కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ మాట్లాడుతూ జ్ఞానమే బలమని దానితోనే నేను ఈ రోజు మీతో మాట్లాడుతున్నానన్నారు. ట్రైనీ ఐపీఎస్‌లు రష్మీ, సంకేత్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్‌సురభి మాట్లాడుతూ పరీక్షలకు పట్టుదల, నిబద్ధత ఉండాలని ఇష్టపూర్వకంగా, అంకితభావంతో ఉండాలని విద్యార్థులకు సూచించారు. ముఖ్యఅతిథులను బుక్‌ఫేర్ నిర్వాహకులు సన్మానించారు. పోలీస్ కమిషనర్ కుటుంబ సభ్యులతో కలిసి బుక్ స్టాల్స్‌ను సందర్శించి పలు పుస్తకాలను కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఆట్లూరి వెంకటరమణ, సీతారామ్, ప్రసేన్, మువ్వాశ్రీనివాసరావు, ఐవీ రమణారావు, రవిమారుత్, కేయ చంద్రమోహన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ వీపీ గౌతమ్



కుటుంబ సమేతంగా పుస్తకాలను పరిశీలిస్తున్న సీపీ వారియర్



హాజరైన విద్యార్థులు

### అలరించిన కవి సమ్మేళనం

సోమవారం పుస్తకమహోత్సవంలో తెలంగాణ సాహితీ ఆధ్వర్యంలో నిర్వహించిన కవి సమ్మేళనం ప్రేక్షకులను ఎంతగానో అలరించింది. పోతగాని సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ కవి సమ్మేళనం నిర్వహించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని చిన మండ వ గ్రామంలో ఘనంగా నిర్వహించుకున్న ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్ )**ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు వృక్ష శాస్త్రం ,జంతు శాస్త్ర విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో మే 22న ఆరంభించిన జీవవైవిధ్య పక్షోత్సవాలు, (జూన్ 5) ప్రపంచ పర్యావరణ దినోత్సవ సంబరాలతో ముగిశాయి. జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు చింతకాని మండలం చినమండవ గ్రామంలోని 200 సంవత్సరాల మర్రిచెట్టు ను గ్రామంలో గల పలు చెరువులను సందర్శించారు. విద్యార్థులు ఆ విశాలమైన మర్రిచెట్టు. ఊడలతో ఊయలలూగారు. వృక్షం యొక్కకాండ వ్యాసార్ధాన్ని, దానికి అసంఖ్యాకమైన ఊడలు, వాటి విస్తరణ కు, ఆవృక్షం ఎన్నో. పక్షులు, కీటకాలు, విచ్చిన్న కారులకు ఆవాసాన్నివ్వడాన్ని చూసి అబ్బురపడ్డారు. అనంతరం గ్రామంలోని సహజమైన కృత్రిమమైన (మానవ నిర్మిత) చెరువులను, అవి ఆవాసమిస్తున్న జంతుజాతులను విస్మయంతో గమనించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల వృక్ష శాస్త్ర అధ్యాపకులు, పి. కృష్ణ వేణి, గ్రీన్ వే నిర్వాహకులు రవి కర్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ చక్రవర్తి, ఎఫ్.బి.ఓ, గ్రామ సర్పంచ్ గ్రామస్థులు పాల్గొన్నారు.

సూర్య ఖమ్మం
Mon, 06 June 2022
epaper.suryaa.com/c/68468337

# ఆనందోత్సహాల మధ్య ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వార్షికోత్సవం

## ముఖ్య అతిథులుగా హాజరైన మున్సిపల్ కమిషనర్, కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్







**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్ )** కోవిడ్-19 మహమ్మారి సృష్టించినభయాందోళనలలతో విద్యాసంస్థలు సంవత్సరంన్నర కాలంగా ఆన్లైన్లో తరగతులను నిర్వహిస్తూ పరీక్షలు మాత్రమే ఆఫ్లైన్ లో జరుగుతుండడం వలన విద్యార్థులు కొంత నిరాశ నిస్పృహల మధ్య బ్రతుకున్నారనడంలో అతిశయోక్తి లేదు. అటువంటి పరిస్థితుల నుండి విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయడం కోసం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ , అధ్యాపక బృందం అతి తక్కువ కాలంలో వార్షికోత్సవానికి ఏర్పాట్లు చేశారు. క్రీడా పోటీలు, సాహిత్య సాంస్కృతిక పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను నిర్ణయించడం, అంతేకాక మహిళాభివృద్ధి విద్యా కోసం కళాశాల పూర్వ అధ్యాపకులు, ఖమ్మం పట్టణంలోని విద్యావేత్తలు,వ్యాపార వేత్తలు ఇచ్చిన విరాళాలతో వివిధ కోర్సులలో, వివిధ విషయములలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతు లు ఇవ్వడం జరిగింది. వార్షికోత్సవ సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. పద్మావతి మాట్లాడుతూ,కళాశాల విద్యార్థులు గత రెండు సంవత్సరాలుగా సాధించిన విజయాలను, ఉన్నత విద్యలో పొందిన ర్యాంకుల పై కళాశాల వార్షిక నివేదికను సమర్పించారు. ప్రత్యేక ఆహ్వానితుల గా హాజరైన ఖమ్మం పట్టణ మునిసిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ, ఎంతో పొందిన కళాశాలలకు కూడా ఒకే భవంతి ఉంటుందని కానీ మహిళా కళాశాలకు మాత్రం భవన సముదాయం,ఎంతో ఆహ్లాదకరమైన ప్రకృతి మధ్య ఉండడం విద్యార్థులక అదృష్ట దాయకమన్నారు. వాస్తవానికి తనకెంతో పని ఒత్తిడి ఉన్నప్పటికీ ప్రభుత్వ కళాశాల వార్షికోత్సవం కనుకనే తాను వీలు చేసుకొని వచ్చానని, విద్యార్థులు తమకు లభించిన అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు, 37 వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రాంమోహన్ మాట్లాడుతూ, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు తన పరిపూర్ణ సహాయ సహకారాలుంటాయన్నారు. విశ్రాంత అధ్యాపకులు, రావు సమాజంలోని నైతిక విలువలను తీసుకెళ్ళాల్సిన బాధ్యత విద్యార్థులేదే నన్నారు. సమావేశానంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో ఆనంద డోలికల్లో తెలియాడారు.నూతన సంవత్సరం అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా ఆదర్శ్ సురభి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల పోస్టర్ ను విడుదల చేశారు.ఈ కార్యక్రమం లో కళాశాల విద్య జాయింట్ డైరెక్టర్ (జె.డి.) శ్రీ రాజేంద్ర సింగ్, ఎకడమిక్ సెల్. ఎజివో డి. తిరువెంగళాచారి కళాశాలను, సందర్శించి, విద్యార్థుల సివిల్ సర్వీసెస్ వైపు ఉత్తేజపర్చారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం పాల్గొన్నారు

సూర్య ఖమ్మం
Wed, 15 June 2022
epaper.suryaa.com/c/68628982